

వినాయక చవితి శుభాకాంక్షలు

విశ్వంభర
ప్రచురణ

# ఆశ

అభినవ మాస పత్రిక

రూ. 15/-

సెప్టెంబరు 2012

స్వర చక్రవర్తి చక్రితో ఇంటర్వ్యూ

కర్కాటక రాశి లక్షణాలు

# ఆశ
## అభినవ మాసపత్రిక

సంపుటి 2 సంచిక 8 సెప్టెంబరు 2012



యస్.వెంకటేశులు
స్పెషల్ కరస్పాండెంట్
&
పబ్లిషర్



ఎడిటర్
కె. వేణుగోపాల్











ముఖ చిత్రం - ఇలియానా

### సీరియల్స్


| | | |
|---|---|---|
| రామాయణం | నాయుని కృష్ణమూర్తి | 06 |
| బొమ్మల కొలువు | గోపిని కరుణాకర్ | 20 |
| సౌతాంత్రిక | కృష్ణ కిషోర్ | 46 |


### కథలు


| | | |
|---|---|---|
| ప్రణయ కావ్యం | రావులపల్లి రామలక్ష్మి | 16 |
| ధర్మదేవత | డా. ఎం.సుగుణరావు | 24 |
| పలుకే బంగారమాయనా? | పి.జనార్ధనరావు (జెన్ని) | 36 |
| దిద్దుబాట | కనక నాగేశ్వరరావు | 40 |
| కొమ్మదాసరి | బివిఎస్ఎస్ కామేశ్వరరావు | 56 |


### స్పెషల్ ఫీచర్స్


| | | |
|---|---|---|
| యమలోకంలో-భూలోకం | విశ్వామిత్ర మహర్షి | 30 |
| చక్రితో ఇంటర్వ్యూ | బిక్కి కృష్ణ | 32 |
| సెక్స్& సైకాలజీ | డాక్టర్ వెంకట్ | 34 |
| కాశీ కబుర్లు | పిఎస్ఎమ్ లక్ష్మి | 44 |
| వీధిగుడి- గుడికథలు | బాల త్రిపురసుందరి | 50 |
| మాసఫలాలు | డా॥ సి.వి.బి.సుబ్రమణ్యం | 52 |
| మన రాష్ట్రపతి సర్వేపల్లి | ఎస్.వెంకటేశులు | 65 |


**శీర్షికలు** ఆశ బాలలు, క్విజ్, పదకేళి, కవితలు, సినిమా - పాట, సినిమా కబుర్లు, కర్నాటక రాశీ లక్షణాలు

**E-MAGAZINE: WWW.KINIGE.COM**

సంవత్సర చందా ప్రత్యేక సంచికలతో రూ.200/- ఎంఓ ద్వారా పంపండి

**లేఖలు, రచనలు,వ్యాపార ప్రకటనలకు చిరునామా**

ఆశ అభినవ మాస పత్రిక
#. 203, Second Floor, Plot No:61, Near: Nagarjuna School,
Rajeev Nagar,Yousufguda Post, Hyderabad-45, Ph: 040-23836111,
E-mail : aashatelugu@gmail.com
Website : www.aashatelugu.com

మార్కెటింగ్ - **ఆనంద్ ఏజన్సీ**
స్ట్రీట్ నెం.10, శివమెడికల్స్ పైన చిక్కడపల్లి, హైదరాబాద్.
సెల్ : 9848428516, 9848249695

Publisher **S.VENKATESULU,** on behalf of **VISWAMBHARRA PUBLICATIONS.**, H.no.4-1852 Durga Nagar Colony, Greamspet, Chittoor-517002, **RNI No: 2012/40889**, Editor **K.VENUGOPAL.**Hyd Office :AASHA(monthly) H.No . 203, Plot No : 61, near : Nagarjuna high school, Rajeev Nagar, Yousufguda post, Hyderabad-45, **Phone No :** 040-23836111




### ఆశ పత్రిక ఆత్మీయతకు ధన్యవాదాలు

ఆశ పత్రిక రసరమ్య శృంగార, హాస్య కథానికలతో మంచి సీరియల్స్‌తో, రంగు రంగుల బొమ్మలతో, కవితలతో, కార్టూన్స్‌తో, ఎన్నో శీర్షికలతో తీర్చి దిద్ది పాఠకులకు అందిస్తున్నందుకు ధన్యవాదాలు. జూన్ నెల సంచికలో 'ఇదంతా అందుకా' అనే నా కథను ప్రచురించి పత్రికను, పారితోషికం చెక్‌ను పంపి అది చేరిందా? లేదా? అని పలు మార్లు ఫోన్ చేసిన సంపాదకుల ఆత్మీయతకు ధన్యవాదాలు.

*– అత్తివిల్లి బాలసుబ్రహ్మణ్యం, శేరిలింగంపల్లి*

### ఆశ పత్రికకు కృతజ్ఞతలు

నాకు బహుమతి వచ్చిన కథ 'గుండెమీద రాయి' కథను ప్రచురించినందుకు సంపాదకులకు, కథను చదివి పలు ప్రాంతాల నుంచి నాకు ప్రశంసలు అందజేసిన సాహితీ అభిమానులందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు.

*– ఆర్.దమయంతి, బెంగళూరు*

### ఈ మాసం కవితలు బాగున్నాయి

ఆసిన్ ముఖ చిత్రంతో వెలువడిన ఆగస్ట్ నెల ఆశ పత్రికలో మా మిత్రులు, అష్టావధాని అయిన ఆముదాల మురళి 'పాపం మోతగాడు' కవిత అలాగే ప్రముఖ కథానికా రచయిత శాంతారాం సూరపు గారి 'జరామరాల మధ్య' కవిత నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇలాంటి మంచి కవితలను ఎన్నిక చేసినందుకు అన్నయ్య వేణుగోపాల్ గారికి అభినందనలు.

*– గురు ప్రసాద్‌రెడ్డి, లాయర్, చిత్తూరు.*

### అచుమ్బితమ్ కథ బాగుంది

ఆశ మరియు రంజని నందివాడ భీమారావు కథానికల పోటీలో ప్రథమ బహుమతి పొందిన జొన్న విత్తుల శ్రీరామచంద్రమూర్తి గారి 'అచుమ్బితమ్' కథ చాలా బాగుంది. రచయిత కథను రసరమ్యంగా, దేశ భక్తిని మేలవించి హృద్యంగా రాశారు. వారికి అభినందనలు.

*– పద్మావతి, రేవతి, సికింద్రాబాద్.*

### 'వాడిన పూలే వికసించులే' కథ బాగుంది

ఆగస్టు నెలలో అరిపిరాల సత్య ప్రసాద్ కథ చదివాను. నిజంగా మనస్సును పూల తోటలో విహారానికి తీసుకెళ్లింది. ఆగస్టు ఆశ మనసోల్లాసం కలిగించింది. ధన్యవాదాలు.

*– డాక్టర్ శివభూషణం, కర్నూలు*

### ఆశ పత్రికకు శుభాకాంక్షలు

ఆశ పత్రిక సాహితీ ప్రియుల ఆశలకు ప్రతిబింబంగా భాసిస్తూ ఉంది. మీ అందరికి వినాయక చవితి శుభాకాంక్షలు.

*-సి.వేణు, సీనియర్ రచయిత, బెంగళూరు.*

### ఆశ మా ఇంటిల్లి పాదిని ఆకట్టుకుంది

ముగ్ధ మనోహరి 'ఆసిన్' ముఖ చిత్రంతో వెలువడిన ఆశ మా ఇంటిల్లిపాదిని ఎంతగానో ఆకట్టుకునింది. సీరియల్స్ అన్నీ ఆసక్తి కరంగా సాగుతున్నాయి. ఆశ పత్రిక సర్వాంగ సుందరంగా ఇలాగే సాగాలని ఆశిస్తున్నాం.

*– శివలంక భ్రమర*



### వెన్నెల వాన పరదా కథ చాలా బాగుంది

ఆశ పత్రికలో ఫజిల్ బహుమతి పంపినందుకు కృతజ్ఞతలు. ఈ నెల సంపాదకుల సంపాదకీయం సందేశాత్మకంగా ఉంది. కార్టూన్లు చాలా బాగున్నాయి. 'వెన్నెల వాన' కథ చాలా బాగుంది. రచయితకు ధన్యవాదాలు. ఆంధ్రప్రదేశ్ "ముఖ్య మంత్రులు" అనే వ్యాసం, 'అదుగుజాడ కథ' చాలా బాగున్నాయి. ఆశాకు ధన్యవాదాలు.

*– అన్నదాత దయాకర్, నెల్లూరు*

### ఆశ పత్రిక చీర ఆనందాన్ని మిగిల్చింది

ఆశ పత్రిక వారు పంపిన చీరను కట్టుకొని ఓల్డ్ స్టూడెంట్స్ సభకు వెళ్లాను. మా స్టాఫ్ అందరూ తెగ మెచ్చుకున్నారు. ట్రైన్‌లో వస్తూ ఉండగా మా చెల్లెలు ఆ చీరను చూసి బాగా సరదా పడింది. నాకు ఇంత ఆనందాన్ని ఇచ్చిన ఆశ పత్రికను రెగ్యులర్‌గా చదువుతూ ప్రతి నెలా నాకు తెలిసిన వారి అందరి చేతా చదివిస్తాను.

*– డివిడి దుర్గాదేవి, విశాఖపట్నం*



### ఆశ పత్రిక అందంగా ఆకర్షణీయంగా ఉంది

నాయునికృష్ణ మూర్తి గారి రామాయణం సీరియల్ నుండి బాలా త్రిపుర సుందరి హారతి పళ్లెం వరకు జన రంజకంగా చదివించింది. బహుమతి పొందిన కథలన్నీ బాగున్నాయి. కాశీ ప్రయాణం గురించి వివరించిన లక్ష్మీ గారి వ్యాసం అభినందనీయంగా ఉంది. ఆశలో ప్రతి నెల సంపాదకీయాలు ఆలోచింప చేసే విదంగా ఉన్నాయి. ఆశ పత్రికకు మా ధన్యవాదాలు.

*– ఆదూరి పద్మావతి, కళ్యాణ్ నగర్ హైదరాబాద్.*

### అక్షరం అక్షరం ఆలోచింప చేసిన సంపాదకీయం

ఆగస్టు నెల ఆశలో స్థాన బలమా? తన బలమా? అనే సంపాదకీయం అక్షరం అక్షరం ఆలోచింప చేసింది. ఫజిల్స్ వెనుక పేజీలో మంచి విషయాలు కోల్పోకుండా వ్యాపార ప్రకటనలు వచ్చేటట్టు చూడండి. అభినందనలతో...

*– బచ్చు సత్య నారాయణ, కొత్తగూడెం.*

# సంపాదకీయం

# విష బీజాలు నాటడమెందుకు?

'తల్లి, తండ్రి, గురువు, దైవాలను' ఆరాధించాలి అన్నారు పెద్దలు. వీరిలో దైవం మనకు అగుపించదు. కంటికి కనిపించే దైవాలు తల్లి, తండ్రి, గురువులు మాత్రమే! అంటే ఈ ముగ్గురు మనకి ప్రత్యక్ష దైవాలు.

ఈ మధ్యకాలంలో నవమాసాలు మోసి, కనిపెంచిన తల్లిని గాని, కంటికి రెప్పలా కాపాడే తండ్రినిగాని ప్రేమతో చూడటం లేదు చాలా మంది పిల్లలు. అలాగే విద్యాబుద్ధులు నేర్పే గురువుల్ని కూడా గౌరవించడం చేతగాక అవమానిస్తున్నారు. ఇదంతా కాల వైపరీత్యమో లేక దురదృష్టమో అర్థం కావడం లేదు.

గురువుల కోసం ప్రాణాలిచ్చిన భారతదేశ చరిత్ర మనది. ఆచార్య ద్రోణునికి బొటన వ్రేలు కోసిచ్చిన 'ఏకలవ్య-శిష్యు'ని సంస్కృతి మనది.

ఆ మధ్యకాలంలో మన సినిమాల్లో 'మగ - గురువుల్ని' ప్రేమించే విద్యార్థినుల పాత్రలు సృష్టించి సినిమాలు తీశారు కొందరు. సుందరాకాండ, మాష్టారు లాంటి సినిమాలు అలాంటి కోవలోనివే. ఆ సినిమాల్లో ఆ పాత్రలు అశ్లీలానికి దూరంగా కాస్త హుందాగా కనిపించిన మాట వాస్తవం.

ఈ మధ్య సినిమావాళ్లు "స్త్రీ-గురువుల్ని" ప్రేమించే విద్యార్థుల పాత్రలతో సినిమాలు తీస్తున్నారు. శేఖర్ కమ్ముల లాంటి అరుదైన మంచి దర్శకుడే 'హ్యాపీడేస్'లో లెక్చరర్‌ని ప్రేమించి వెంటబడే విద్యార్థి పాత్ర సృష్టించాడు. ఆ దృశ్యం హాస్యంగా అనిపించినా అశ్లీలానికి నాంది పలికిందని చెప్పుకోవచ్చు.

ఇప్పుడు తెగించి 'లేడి-టీచర్' పేరుతో వ్యాంప్ పాత్రలు సృష్టించడం, 'విద్యార్థుల' పేరుతో వావివరుసలు లేని మానవ రూప జంతుపాత్రల్ని సృష్టించడం జరుగుతోంది. పైగా ఆ సినిమాలకి 'సారి టీచర్, ఐ లవ్ యు టీచర్' అంటూ టైటిల్స్ పెట్టి ప్రచారాలు చేస్తున్నారు. సభ్య సమాజానికి తలవంపులు తెచ్చే ఈ సినిమాలు మనకు అవసరమా? అని దర్శకులు, నిర్మాతలు, రచయితలు, నటీనటులు, ప్రేక్షకులు ఒక్కసారి ఆలోచిస్తే ఎంతో బాగుణ్ను!

సమాజానికి మనం మేలు చేయకుంటే పోనీ, కనీసం చెడు చేయకుండానైనా ఉండలేమా?

'మంచి సినిమాలు తీస్తే ప్రేక్షకులు చూడరు. నిర్మాతకి డబ్బులు రావు' అని అనచ్చు. నిజమే! అలాంటప్పుడు సినిమాలు తీయడం మానేయండి. 'ఏదో ఒక చెత్త సినిమా తీయండి' అని ప్రేక్షకులేమీ.. మీ వెంటపడి అడగరుకదా! సమాజంలో జరిగిన నిజమైన సంఘటన ఇది. మేమేమి సృష్టించలేదు అని కూడా అనవచ్చు కాస్త తెలివిగా! అవును నిజమే!. ఎక్కడో మారుమూల సమాజంలో ఏవో కొన్ని తప్పులు, పొరబాట్లు, అమానుషాలు, అవాంఛనీయ సంఘటనలు జరుగుతుంటాయి. ఆ చెడుని భూతద్దంలో చూసి, వెదికి తెచ్చి వెండితెరమీద లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి 'దృశ్యకావ్యాలు'గా మలచి, ప్రేక్షకులైన పాపానికి నిష్కళంకమైన విద్యార్థుల 'పసి హృదయా'ల్లో ఇలాంటి విషబీజాలు నాటాల్సిన ఆవశ్యమేమిటీ? ఆలోచించండి!

ఏకళైనా.. కథైనా కళ కోసమైనా బతకాలి లేదా సమాజ హితం కోసమైన బతకాలి. అంతేకాని చెడుని ప్రేరేపించి, అశ్లీలాన్ని పెంచి అరాచకత్వాన్ని సృష్టించకూడదు. తల్లిని అమ్మగానే ఆరాధించాలి. టీచర్‌ని గురువుగానే గౌరవించాలి. అమ్మైనా, టీచరైనా అందమైన ఆడదేకదా అనుకుంటే "మనిషికి గొడ్డుకి" తేడా ఉండదు.

ప్రేమ ప్రేమని సృష్టించాలి.. ద్వేషాన్ని, కసినికాదు!

శృంగారం శృంగారాన్ని కలిగించాలి.. అశ్లీలాన్ని, అమానుషత్వాన్ని కాదు!

మనిషి మనిషిలాగా ప్రవర్తించాలి.. జంతువులాగా, రాక్షసుడిలాగా కాదు!

కె. వేణుగోపాల్

venukgopal67@gmail.com

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1154**

* * *

**Read other issues of Aasha Magazine@**

**http://kinige.com/kbrowse.php?via=author&id=275**